16-05-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మిమ్మల్ని మీరు సరిదిద్దుకునేందుకు అటెన్షన్ పెట్టండి, దైవీ గుణాలను ధారణ చేయండి, తండ్రి ఎప్పుడూ ఎవరి పైనా కోపగించుకోరు, వారు శిక్షణను ఇస్తారు, ఇందులో భయపడవలసిన విషయమేదీ లేదు"

ప్రశ్న:- పిల్లలకు ఏ ఒక్క స్మృతి ఉన్నట్లయితే సమయాన్ని వృధా చేయరు?

జవాబు:- ఇది సంగమ సమయము, చాలా ఉన్నతమైన లాటరీ లభించింది. తండ్రి మనల్ని వజ్రతుల్యమైన దేవతల వలె తయారుచేస్తున్నారు. ఈ స్మృతి ఉన్నట్లయితే ఎప్పుడూ కూడా సమయాన్ని వృధా చేయరు. ఈ జ్ఞానము సంపాదనకు ఆధారము, అందుకే చదువును ఎప్పుడూ మిస్ చేయకూడదు. మాయ దేహాభిమానములోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తుంది. కానీ మీకు డైరెక్టుగా తండ్రితో యోగము ఉన్నట్లయితే సమయం సఫలమవుతుంది.

ఓం శాంతి. వీరు తండ్రి కావున ఇందులో భయపడవలసిన విషయమేమీ లేదు అనైతే పిల్లలకు తెలుసు. కోపగించుకునేందుకు లేక ఏదైనా శాపాన్నిచ్చేందుకు వీరు ఏ సాధువో లేక మహాత్మో కాదు. ఆ గురువులు మొదలైనవారిలోనైతే చాలా క్రోధము ఉంటుంది, అందుకే వారేమైనా శాపాన్నిస్తారేమోనని మనుష్యులు భయపడతారు. ఇక్కడైతే అటువంటి విషయమేదీ లేదు. పిల్లలు ఎప్పుడూ భయపడవలసిన విషయం లేదు. ఎవరైతే స్వయం చంచలముగా ఉంటారో, వారే తండ్రికి భయపడతారు. ఆ లౌకిక తండ్రి అయితే కోపగించుకుంటారు కూడా. ఇక్కడైతే తండ్రి ఎప్పుడూ కోపగించుకోవడం మొదలైనవి చెయ్యరు. ఒకవేళ తండ్రిని స్మృతి చేయకపోతే వికర్మలు వినాశనమవ్వవని, దాని వలన జన్మ-జన్మాంతరాల కొరకు మిమ్మల్ని మీరే నష్టపరుచుకుంటారని వారు అర్థం చేయిస్తారు. ఇక ముందు కొరకు పిల్లలు బాగవ్వాలి అని తండ్రి అర్థం చేయిస్తారు, అంతేకానీ తండ్రి కోపగించుకుంటారనేమీ కాదు. తండ్రి అయితే అర్థం చేయిస్తూ ఉంటారు - పిల్లలూ, మిమ్మల్ని మీరు సరిదిద్దుకునేందుకు స్మృతియాత్ర పట్ల అటెన్షన్ పెట్టండి. దీనితో పాటుగా చక్రాన్ని బుద్ధిలో ఉంచుకోండి, దైవీ గుణాలను ధారణ చేయండి. స్మృతి ముఖ్యమైనది. ఇకపోతే సృష్టి చక్రము యొక్క జ్ఞానమైతే చాలా సహజమైనది. అది సంపాదనకు ఆధారము. కానీ దానితోపాటుగా దైవీ గుణాలను కూడా ధారణ చెయ్యాలి. ఈ సమయంలో ఉన్నవి పూర్తిగా అసురీ గుణాలు. చిన్నపిల్లల్లో కూడా అసురీ గుణాలు ఉంటాయి, కానీ వారిని ఏమాత్రమూ కొట్టకూడదు, అలా చేస్తే ఇంకా అలాంటివి నేర్చుకుంటూ ఉంటారు. అక్కడ సత్యయుగములోనైతే అలాంటివి నేర్చుకోరు. ఇక్కడైతే తల్లిదండ్రుల నుండి పిల్లలు అన్ని నేర్చుకుంటారు. ఈ విధంగా బాబా పేదవారి గురించి చెప్తున్నారు. షావుకారులకైతే ఇక్కడే స్వర్గమున్నట్లు ఉంటుంది. వారికి జ్ఞానం యొక్క అవసరం లేదు. ఇది చదువు. ఇది నేర్పించేందుకు, సరిదిద్దేందుకు టీచర్ కావాలి. కావున తండ్రి పేదవారి గురించి చెప్తున్నారు. పరిస్థితి ఎలా ఉంది. పిల్లలు ఎలా-ఎలా పాడైపోతూ ఉంటారు. తల్లిదండ్రులను అందరూ చూస్తూ ఉంటారు. మళ్ళీ చిన్నతనంలోనే అంతా పాడైపోతారు. ఈ ఆత్మిక తండ్రి అంటున్నారు - నేను కూడా పేదల పాలిటి పెన్నిధిని. నేను అర్థం చేయిస్తున్నాను - ఈ ప్రపంచములో మనుష్యుల పరిస్థితి ఎలా ఉందో చూడండి, ఇది తమోప్రధాన ప్రపంచము. తమోప్రధానతకు కూడా ఏదైనా హద్దు ఉంటుంది కదా. కలియుగము వచ్చి 1250 సంవత్సరాలు అయ్యింది. ఒక్క రోజు కూడా ఎక్కువ తక్కువ అవ్వదు. ప్రపంచము ఎప్పుడైతే పూర్తిగా తమోప్రధానముగా అయ్యిందో, అప్పుడు తండ్రి రావలసి వచ్చింది. తండ్రి అంటారు, నేను డ్రామానుసారంగా బంధింపబడి ఉన్నాను, నేను తప్పకుండా రావలసే ఉంటుంది. ప్రారంభములో ఎంతమంది పేదవారు వచ్చారు. షావుకార్లు కూడా వచ్చారు. ఇరువురూ కలిసి కూర్చునేవారు. గొప్ప-గొప్ప ఇళ్ళల్లోని కుమార్తెలు పరిగెత్తుకుంటూ వచ్చారు, ఏమీ తీసుకురాలేదు. ఎంత హంగామా జరిగింది. డ్రామాలో ఏదైతే జరగాలని ఉందో అది జరిగింది. ఈ విధంగా జరుగుతుంది అన్న ఆలోచన కూడా అప్పుడు లేదు. ఏం జరుగుతుంది అన్నది చూసి బాబా స్వయం ఆశ్చర్యపోయేవారు. వీళ్ల చరిత్ర చాలా అద్భుతమైనది. ఇది కూడా డ్రామాలో నిశ్చితమై ఉంది. మేము ఈ జ్ఞానామృతాన్ని త్రాగడానికి వెళ్తున్నాము అని ఉత్తరం వ్రాయించుకొని తీసుకురమ్మని బాబా అందరికీ చెప్పారు. ఆ తర్వాత వారి పతులు విదేశాల నుండి వచ్చేసారు. వారు విషాన్ని ఇవ్వమని అడిగారు, అప్పుడు వీళ్ళు మేము జ్ఞానామృతాన్ని త్రాగాము, విషాన్ని ఎలా ఇవ్వగలము అని అన్నారు. దీనిపై వీరిది ఒక పాట కూడా ఉంది. దీనినే చరిత్ర అని అంటారు. శాస్త్రాలలోనేమో శ్రీకృష్ణుని చరిత్రగా వ్రాసేసారు. అది శ్రీకృష్ణుని విషయమైతే కాదు. ఇదంతా డ్రామాలో నిశ్చితమై ఉంది. నాటకములో ఇవన్నీ జరుగుతాయి. హాస్యము మొదలైనవి కూడా జరుగుతాయి. ఇరువురు తండ్రులూ అంటున్నారు - మేమేమీ చేయలేదు, ఇది డ్రామా యొక్క ఆటగా నడుస్తుంది. చిన్న-చిన్న పిల్లలు

వచ్చేసారు. ఇప్పుడు వారు ఎంత పెద్ద-పెద్ద వారిగా అయిపోయారు. పిల్లలకు సందేశ పుత్రికలు ఎంతటి అద్భుతమైన పేర్లను తీసుకువచ్చారు, ఆ తర్వాత వారిలో ఎవరైతే పారిపోయారో, వారికి ఇప్పుడు ఆ పేర్లు అయితే లేవు, మళ్ళీ పాత పేర్లు మొదలయ్యాయి. అందుకే బ్రాహ్మణుల మాల తయారవ్వదు.

మీ వద్ద ఏమీ లేదు. ఇంతకుముందు మీరు మాలను తిప్పేవారు, ఇప్పుడు మీరు మాలలోని మణులుగా అవుతారు. అక్కడ భక్తి ఉండదు, ఇది అర్థం చేసుకోవలసిన జ్ఞానం, అది కూడా క్షణం యొక్క జ్ఞానం. వారినేమో జ్ఞానసాగరుడు అని అంటారు. మొత్తం సాగరమంతటినీ సిరాగా చేసినా, అడవి యొక్క కలపనంతటినీ కలంగా చేసినా కూడా అది పూర్తవ్వదు, అయినా కానీ అది క్షణం యొక్క విషయమే. అల్ఫ్ ను (భగవంతుడిని) తెలుసుకున్నారంటే వారసత్వమైన రాజ్యాధికారము తప్పకుండా లభించాలి. ఆ అవస్థను తయారుచేసుకోవడంలో అనగా పతితుల నుండి పావనులుగా అవ్వడంలో శ్రమ ఉంటుంది. తండ్రి అంటారు, స్వయాన్ని ఆత్మగా భావించి మీ అనంతమైన తండ్రినైన నన్ను స్మృతి చేయండి. ఇందులోనే శ్రమ ఉంది. పురుషార్థాన్ని చేయించే టీచరైతే ఉన్నారు కానీ ఎవరి భాగ్యములోనైనా లేకపోతే టీచర్ కూడా ఏం చేయగలరు. టీచర్ అయితే చదివిస్తారు, అంతేకానీ లంచం తీసుకొని పాస్ అయితే చేయరు కదా! ఇక్కడ బాప్ దాదా ఇరువురూ కలిసి ఉన్నారు అనైతే పిల్లలు అర్థం చేసుకుంటారు. శివబాబా, కేరాఫ్ ప్రజాపిత బ్రహ్మా అని బాప్ దాదా పేరు మీద ఎంతోమంది కుమార్తెల ఉత్తరాలు వస్తాయి. తండ్రి నుండి వారసత్వాన్ని ఈ దాదా ద్వారా తీసుకుంటారు. బ్రహ్మా ద్వారా స్థాపన చేయిస్తారు అని త్రిమూర్తి చిత్రములో ఉంది. బ్రహ్మాను రచయిత అని అనరు. అనంతమైన రచయిత అయితే ఆ తండ్రియే. ప్రజాపిత బ్రహ్మా కూడా అనంతమైనవారే అయ్యారు. ప్రజాపిత బ్రహ్మా ఉన్నారంటే తప్పకుండా ఎంతోమంది ప్రజలు కూడా ఉంటారు. అందరూ గ్రేట్-గ్రేట్ గ్రాండ్ ఫాదర్ అని అంటారు, శివబాబాను అలా గ్రేట్ గ్రేట్ గ్రాండ్ ఫాదర్ అని అనరు. వారైతే సర్వాత్మలకు తండ్రి అవుతారు. ఆత్మలందరూ పరస్పరం సోదరులు. మళ్ళీ సోదరీ-సోదరులవుతారు. అనంతమైన వృక్షానికి ముఖ్యులు ప్రజాపిత బ్రహ్మా అయ్యారు. ఏ విధముగా వంశ వృక్షము ఉంటుందో, అలా ఇది అనంతమైన వృక్షము. ఆదమ్ మరియు బీబీ, ఆడమ్ మరియు ఈవ్ అని ఎవరిని అంటారు? బ్రహ్మా, సరస్వతులను అంటారు. ఇప్పుడు ఈ వృక్షము చాలా పెద్దది అయిపోయింది. మొత్తం వృక్షమంతా శిథిలావస్థకు చేరుకుంది. మళ్ళీ కొత్తది కావాలి. దీనిని వెరైటీ ధర్మాల వృక్షమని అంటారు. ఇందులో వెరైటీ ముఖకవళికలు ఉన్నాయి, ఒకరివి మరొకరితో కలవవు. ప్రతి ఒక్కరి కర్మల యొక్క పాత్ర ఒకరిది మరొకరితో కలవదు. ఇవి చాలా గుహ్యమైన విషయాలు. చిన్న బుద్ధి కలవారైతే అర్థం చేసుకోలేరు. చాలా కష్టము. ఆత్మయైన మనం చిన్నని బిందువు. పరమపిత పరమాత్మ కూడా చిన్నని బిందువే, వారు ఇక్కడ పక్కన వచ్చి కూర్చుంటారు. ఆత్మ ఏమీ చిన్నగా, పెద్దగా అవ్వదు. బాప్ దాదా, ఇరువురి కంబైండ్ పాత్ర చాలా అద్భుతమైనది. బాబా ఎంతో అనుభవీ అయిన ఈ రథాన్ని తీసుకున్నారు. వీరు భాగ్యశాలి రథమని బాబా స్వయం అర్థం చేయిస్తారు. ఈ ఇల్లు లేక రథములో ఆత్మ కూర్చొని ఉంది. నేను ఇటువంటి తండ్రికి నా ఈ ఇంటిని లేక రథాన్ని అద్దెకు ఇస్తాను, మీరేమనుకుంటున్నారు! అందుకే వీరిని భాగ్యశాలీ రథము అని అంటారు, ఈ రథములో తండ్రి కూర్చొని పిల్లలైన మిమ్మల్ని వజ్రతుల్యమైన దేవతల వలె తయారుచేస్తారు. ఇంతకుముందు ఏమీ అర్థమయ్యేది కాదు. పూర్తిగా తుచ్ఛబుద్ధి కలవారిగా ఉండేవారు.

ఇప్పుడు పిల్లలైన మీరు అర్థం చేసుకున్నారు కావున మళ్ళీ మంచి రీతిలో పురుషార్థం కూడా చేయాలి, సమయాన్ని వృథా చేయకూడదు. స్కూల్లో సమయాన్ని వృథా చేయడం వలన ఫెయిలైపోతారు. తండ్రి మీకు చాలా పెద్ద లాటరీని ఇస్తారు. ఎవరైనా రాజు ఇంటిలో జన్మ తీసుకుంటే వారికి అది లాటరీ లభించినట్లే కదా. నిరుపేద ఇంటిలో పుడితే దానిని లాటరీ అనేమైనా అంటారా. ఇది అన్నింటికన్నా ఉన్నతమైన లాటరీ, ఇందులో సమయాన్ని వృథా చేయకూడదు. మాయ బాక్సింగ్ జరుగుతుందని బాబాకు తెలుసు. అది ఘడియ-ఘడియ దేహాభిమానంలోకి తీసుకువస్తుంది. మీకు తండ్రితో డైరెక్టుగా యోగము ఉంది. వారు సమ్ముఖంగా కూర్చున్నారు కదా, అందుకే డ్రామానుసారంగా ఇక్కడకు రిఫ్రెష్ అయ్యేందుకు వస్తారు. తండ్రి అంటారు, నేను మీకు ఏదైతే అర్థం చేయిస్తానో దానిని మీరు ధారణ చేయాలి. ఈ జ్ఞానము కూడా మీకు ఇప్పుడే లభిస్తుంది. ఇది మళ్ళీ కనుమరుగైపోతుంది. అనేకమంది ఆత్మలు శాంతిధామానికి వెళ్ళిపోతారు. మళ్ళీ అర్ధకల్పం తర్వాత భక్తి మార్గం ప్రారంభమవుతుంది. అర్ధకల్పం నుండి మీరు వేద-శాస్త్రాలను చదువుతూ వచ్చారు, భక్తి చేస్తూ వచ్చారు. మీరు తండ్రిని స్మృతి చేసినట్లయితే మీ జన్మ-జన్మాంతరాల వికర్మలు వినాశనమవుతాయి అన్న ముఖ్యమైన విషయాన్ని అర్థం చేయించడం జరుగుతుంది. ఈ జ్ఞానము సంపాదనకు ఆధారము, దీని ద్వారా మీరు పదమాపదమ భాగ్యశాలురుగా అవుతారు, స్వర్గానికి యజమానులుగా అవుతారు. అక్కడైతే అన్ని సుఖాలూ ఉన్నాయి. మీకు స్వర్గములో ఎన్ని అపారమైన సుఖాలను ఇచ్చాను అని తండ్రి గుర్తు చేయిస్తారు. మీరు విశ్వానికి యజమానులుగా ఉండేవారు, మళ్ళీ మొత్తమంతా పోగొట్టుకున్నారు. మీరు రావణుడికి

బానిసలుగా అయిపోయారు. ఇది రాముడు మరియు రావణుడి యొక్క ఎంత అద్భుతమైన ఆట. ఇది మళ్ళీ కూడా జరుగుతుంది. ఇది అనాదిగా తయారై-తయారుచేయబడిన ఆట. స్వర్గములో మీరు సదా ఆరోగ్యవంతులుగా, సుసంపన్నులుగా ఉంటారు. ఇక్కడ మనుష్యులను ఆరోగ్యవంతులుగా చేయడానికి ఎంత ఖర్చు చేస్తారు, అది కూడా ఒక్క జన్మ కొరకే. మిమ్మల్ని అర్ధకల్పం కొరకు సదా ఆరోగ్యవంతులుగా తయారుచేయడానికి ఏం ఖర్చవుతుంది! ఒక్క నయా పైసా కూడా ఖర్చవ్వదు. దేవతలు సదా ఆరోగ్యవంతులు కదా. మీరు ఇక్కడకు సదా ఆరోగ్యవంతులుగా అవ్వడానికే వచ్చారు. ఒక్క తండ్రి తప్ప సర్వులను సదా ఆరోగ్యవంతులుగా ఇంకెవ్వరూ చేయలేరు. ఇప్పుడు మీరు సర్వగుణ సంపన్నులుగా అవుతున్నారు. ఇప్పుడు మీరు సంగమములో ఉన్నారు. తండ్రి మిమ్మల్ని కొత్త ప్రపంచానికి యజమానులుగా చేస్తున్నారు. డ్రామా ప్లాన్ అనుసారంగా ఎప్పటివరకైతే బ్రాహ్మణులుగా అవ్వరో, అప్పటివరకూ దేవతలుగా అవ్వలేరు. ఎప్పటివరకైతే పురుషోత్తమ సంగమయుగములో తండ్రి ద్వారా పురుషోత్తములుగా అయ్యేందుకు రారో, అప్పటివరకూ దేవతలుగా అవ్వలేరు.

అచ్ఛా, ఈ రోజు బాబా ఆత్మిక డ్రిల్ కూడా నేర్పించారు, జ్ఞానాన్ని కూడా వినిపించారు, పిల్లలను అప్రమత్తం కూడా చేసారు. పొరపాట్లు చేయకండి, తప్పుడు మాటలు కూడా మాట్లాడకండి. శాంతిగా ఉండండి మరియు తండ్రిని స్మృతి చేయండి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. వికర్మలను వినాశనం చేసుకొని స్వయాన్ని సరిదిద్దుకునేందుకు స్మృతియాత్రపై పూర్తి అటెన్షన్ పెట్టాలి. దైవీ గుణాలను ధారణ చేయాలి.

2. దేవతలుగా అయ్యేందుకు సంగమయుగములో పురుషోత్తములుగా అయ్యే పురుషార్థం చేయాలి, పొరపాట్లు చేయడంలో మీ సమయాన్ని వృధా చేసుకోకూడదు.

వరదానము:- జ్ఞానము యొక్క శ్రేష్ఠ ఖజానాలను మహాదానిగా అయ్యి దానం చేసే మాస్టర్ జ్ఞాన సాగర భవ

ఏ విధంగా తండ్రి జ్ఞానసాగరులో, అలా మాస్టర్ జ్ఞాన సాగరులుగా అయ్యి సదా ఇతరులకు జ్ఞాన దానాన్ని ఇస్తూ ఉండండి. జ్ఞానము యొక్క ఎంతటి శ్రేష్ఠ ఖజానా పిల్లలైన మీ వద్ద ఉంది. ఆ ఖజానాతోనే నిండుగా అయ్యి, స్మృతి యొక్క అనుభవాలతో ఇతరుల సేవ చెయ్యండి. ఏయే ఖజానాలైతే లభించాయో, వాటిని మహాదానిగా అయ్యి దానం చేస్తూ ఉండండి ఎందుకంటే ఈ ఖజానాలు ఎంతగా దానం చేస్తూ ఉంటారో అంతగా ఇంకా పెరుగుతూ ఉంటాయి. మహాదానిగా అవ్వడం అనగా ఇవ్వడం కాదు, ఇంకా నింపుకోవడము.

స్లోగన్:- జీవన్ముక్తులుగా అవ్వడంతోపాటు దేహము నుండి అతీతముగా విదేహీగా అవ్వడము - ఇదే పురుషార్థము యొక్క చివరి స్టేజ్.

మాతేశ్వరిగారి మధుర మహావాక్యాలు

“గుప్త వేషధారి అయిన పరమాత్మ ముందు కన్యలు, మాతల సన్యాసము”

ఈ కన్యలు, మాతలు సన్యాసాన్ని ఎందుకు తీసుకున్నారు? అని ఇప్పుడు ప్రపంచములోని మనుష్యులకు ఈ ఆలోచనైతే రావాలి. ఇదేమీ హఠయోగము, కర్మ సన్యాసము కాదు, కానీ తప్పకుండా ఇది పూర్తిగా సహజయోగము, రాజయోగము, కర్మయోగ సన్యాసము. పరమాత్మ స్వయంగా వచ్చి జీవించి ఉంటూనే దేహ సహితంగా దేహము యొక్క అన్ని కర్మేంద్రియాలను మనసుతో సన్యాసము చేయిస్తారు అనగా పంచ వికారాలను సంపూర్ణంగా సన్యసించటము తప్పనిసరి. దానం ఇచ్చినట్లయితే గ్రహణం తొలగిపోతుంది అని పరమాత్మ వచ్చి చెప్తారు. అర్ధకల్పం నుండి ఈ మాయ గ్రహణం ఏదైతే పట్టి ఉందో దాని వలన ఆత్మ నల్లగా (పతితంగా) అయ్యింది, దానిని మళ్ళీ పవిత్రంగా

తయారుచెయ్యాలి. చూడండి, దేవతల ఆత్మలు ఎంత పవిత్రంగా మరియు ప్రకాశిస్తూ ఉంటాయి. ఆత్మ పవిత్రంగా ఉన్నప్పుడు తనువు కూడా నిరోగిగా, పవిత్రమైనది లభిస్తుంది. వాస్తవానికి ముందుగా ఏదైనా లభించినప్పుడే ఈ సన్యాసాన్ని కూడా చెయ్యగలరు. పేదవారి కొడుకు షావుకారుకు దత్తతగా వెళ్ళినప్పుడు తప్పకుండా ఏదో చూసే దత్తతగా వెళ్తాడు, కానీ షావుకారు కొడుకు పేదవానికి దత్తతగా వెళ్ళలేడు. ఇక్కడ ఇదేమీ అనాథ ఆశ్రమము కాదు, ఇక్కడైతే పెద్ద-పెద్ద ధనవంతులు, పెద్ద కులానికి చెందిన మాతలు, కన్యలు ఉన్నారు, వీళ్ళ విషయములో ప్రపంచములోని వారు ఇప్పటికీ వీళ్ళు ఇంటికి తిరిగి వచ్చేయాలి అని కోరుకుంటున్నారు, కానీ వీళ్ళు ఏం ప్రాప్తి చేసుకున్నారని ఆ మాయావీ ధనాన్ని, పదార్థాలను అనగా సర్వస్వాన్ని సన్యాసం చేసారు. కనుక తప్పకుండా వీళ్ళకు దీని నుండి ఎక్కువ సుఖ-శాంతులు ప్రాప్తించాయి, అందుకే ఆ ధనాన్ని, పదార్థాలను త్యజించారు. ఏ విధముగా గోపీచంద్ రాజు మరియు మీరా తమ రాజు పదవిని మరియు రాణి పదవిని సన్యసించారో, అలా ఇది ఈశ్వరీయ అతీంద్రియ అలౌకిక సుఖము, దీని ముందు ఆ ప్రాపంచిక పదార్థాలు తుచ్ఛమైనవి. ఇలా మరజీవులుగా అవ్వటం ద్వారా మేము జన్మ-జన్మాంతరాలకు అమరపురి యొక్క చక్రవర్తిత్వాన్ని ప్రాప్తి చేసుకుంటున్నాము అని వీళ్ళకు తెలుసు, అందుకే భవిష్యత్తును తయారుచేసుకునే పురుషార్థాన్ని చేస్తున్నారు. పరమాత్మునికి చెందినవారిగా అవ్వటము అనగా పరమాత్మునికి అయిపోవటము, సర్వస్వాన్ని వారికి అర్పణ చెయ్యటము, అప్పుడు వారు రిటర్నులో అవినాశీ పదవిని ఇస్తారు. మరి ఈ మనోకామనను పరమాత్మయే వచ్చి ఈ సంగమ సమయములో పూర్తి చేస్తారు ఎందుకంటే వినాశ జ్వాలలో తనువు-మనసు-ధనము సహితంగా అన్నీ తప్పకుండా భస్మీభూతమైపోతాయి, మరి వాటిని ఎందుకని పరమాత్మ కొరకు సఫలము చెయ్యకూడదు. అయినా, అన్నీ వినాశనమయ్యేదే ఉన్నప్పుడు మనం కూడా తీసుకుని ఏం చేస్తాము అని ఇప్పుడు ఈ రహస్యాన్ని కూడా అర్థం చేసుకోవాలి. మనమేమీ సన్యాసులలా, మండలేశ్వరులలా ఇక్కడ మహళ్ళు కట్టుకునేమీ కూర్చునేది లేదు, కానీ ఈశ్వరార్థము బీజాన్ని నాటడం ద్వారా అక్కడ భవిష్యత్తులో జన్మ-జన్మాంతరాలకు అన్నీ వీళ్ళకు చెందినవిగా అయిపోతాయి, ఇది గుప్తమైన రహస్యము. ప్రభువైతే దాత, ఒకటి ఇవ్వటము అంటే వంద పొందటము. కానీ ఈ జ్ఞానములో ముందు సహనం చెయ్యవలసి ఉంటుంది. ఎంతగా సహనం చేస్తారో, అంతగా అంతిమంలో ప్రభావం వెలువడుతుంది, అందుకే ఇప్పటి నుండే పురుషార్థం చెయ్యండి. అచ్చా. ఓం శాంతి.